بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము – మస్జిద్ బైతుల్ ఫుతూహ్ – లండన్

దివి: 18.07.2014 | నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తి పఠించి అనువాదము చదివిరి.

قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ رَّحْمَةِ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا ۭ اِنَّهٗ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ○ وَاَنِيْبُوْٓا اِلٰى رَبِّكُمْ وَاَسْلِمُوْا لَهٗ مِنْ قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُوْنَ ○

(అజ్జుమర్ : 54,55) అనువాదము: నీవు ఇట్లనుము. ఓ నా దాసులారా! తన ప్రాణాలకు అన్యాయము చేసిన వారు అల్లాహ్ అనుగ్రహముతో నిరాశపడరాదు. సర్వ పాపములను అల్లాహ్ నిశ్చయముగా క్షమించగలడు. నిశ్చయముగా అతడే క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి. మీ వరకు శిక్ష రాక పూర్వమే తమ ప్రభువు వైపు మోకరిల్లుడు. అతనికి విధేయులగుడు. తరువాత మీ రెట్టి సహాయము చేయబడరు.

వైభవోపేతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో వివిధ సూక్తులలో, విభిన్న అంశముల ఆధారముగా తాను క్షమాగుణ ప్రపూర్ణుడు. పరమ కారుణ్యమూర్తి అని తన దాసులకు ఆశ చూపెను. నేను పఠించిన సూక్తులలోని మొదటి సూక్తిలో ఇదే అంశము ప్రస్తావించబడెను. పాపముల వలన అల్లాహ్‌తో భయపడుచున్న ప్రతి వ్యక్తి కొరకు ఇందులో అల్లాహ్ కరుణను ఆకర్షించు, అల్లాహ్ కరుణను, క్షమాగుణమును యాచించు సందేశము గలదు. ఓ నా దాసులారా! నా కరుణ నుండి నిరాశపడకుమని అల్లాహ్ నుడివెను. నేను యజమానిని. మీ పాపములను క్షమించి, నా కరుణ దుప్పటిలో సురక్షితముగా వుంచుకోగల శక్తి గలవాడను. ఆశలను పెంచు, నిరాశలను అంతము చేయు మనోహరమైన సందేశమిది. నిరాశ పాపమని మానవులతో అంటున్న సందేశమిదే. బలహీనతల నుండి మనలను రక్షించు, జీవిత అపజయాలను దూరముంచు సందేశమిదే. ఎందుకనగా నిరాశలే పాపములను చేయు, జీవిత అపజయాలకు కారణమగును. కాని అల్లాహ్ కరుణ ఆశయములో వచ్చిన వాని నుండి నిరాశలు, అపజయాలు దూరముగా నుండును. అల్లాహ్ సామీప్యమును పొందు వారమై, అతని కరుణల నుండి లబ్ది పొందుటకు అల్లాహ్ ఆజ్ఞలను అనుసరించు, అల్లాహ్ ప్రేమ పూర్వక దారిని ఇదే సందేశము చూపును. మార్గభ్రష్టులందరికి ఇది ప్రకాశవంతమైన దారి. ఆధ్యాత్మిక మృతులందరికి ఇది జీవన సందేశము. షైతాన్‌చే బంధించబడిన వారికి స్వాతంత్ర్య పిలుపు ఇది. ఈ విధముగా తమ ప్రేమతో చూడు మన అల్లాహ్ ఎంత మధురమైనవాడు. తనను నమ్మేవారిని పదే పదే ఇట్లనును. ولا تيئسوا من روح الله అల్లాహ్ కరుణతో నిరాశపడకుము. ఎందుకనగా لا ييئس من روح الله الا القوم الكافرون- అవిశ్వాసులు తప్ప మరెవ్వరు అల్లాహ్ కరుణతో నిరాశపడరు.

విశ్వాసమున్నదని ప్రకటించినచో అల్లాహ్ కరుణ, క్షమాపణను ఆశించుము. మీరు మానవ బలహీనతల

వలన పలు చెడు పనులలో నిమగ్నమైరి. కాని మీరు దారి తప్పిన దుర్మార్గులు కారు. అల్లాహ్ కరుణతో దుర్మార్గులే నిరాశపడుదురు. వీరికి అల్లాహ్‌పై నమ్మకము లేదు. అల్లాహ్ దయాగుణముపై నమ్మకము లేదు. నిరాశ దుర్మార్గుల అలవాటు. అల్లాహ్ ఇట్లు నుడివెను. وَمَنۡ يَّقۡنَطُ مِنۡ رَّحۡمَةِ رَبِّهٖۤ اِلَّا الضَّآلُّوۡنَ దుర్మార్గులు తప్ప మరెవరు తమ పోషకుని కరుణతో నిరాశపడుదురు. నిశ్చయముగా విచారకర స్థితిలో వున్న, తమ పరిస్థితుల వలన చింతించుచున్న వారి సానుభూతి, మనశ్శాంతి కొరకు ఇంత కంటే దివ్యమైన సందేశము మరొక్కటి వుండదు. మన తృప్తి కొరకు మన అల్లాహ్ మనతో మీ చెడు కర్మల వలన తక్షణమే శిక్షించనిని కూడ అనును. మీ అల్లాహ్ ఎంతో క్షమించు, ఎంతో కరిణించువాడు. وربك الغفور ذوالرحمة- ఎందుకనగా كتب ربكم على نفسه الرحمة- అతడు దయను తనపై మీ కొరకు విధిగా నిర్వహించకొనెను.

కొన్ని రోజుల క్రితం ఒక డెన్మార్క్ మహిళ ఇట్లు వ్రాసెను. పవిత్ర ఖురాన్‌లో పదే పదే శిక్ష, నరకము గురించి ప్రస్తావన గలదు, ప్రేమ అను పదము ఎక్కడా ఉపయోగించలేదు. ఒక్కటి రెండు చోట్ల తప్ప. అల్లాహ్‌పై నమ్మకము మానవుని ఇష్టము, స్వాతంత్ర్యము, అల్లాహ్‌తో గల అనురాగము వలన అనుట కూడ ముస్లిములకు మాత్రం సమంజసము కాదు. పలు సూక్తులను వాస్తవ స్థితి నుండి వేరు చేసి లేదా తప్పుగా ప్రస్తావించి తమ తరపున తప్పుడు భావము చెప్పి ఇస్లాం ప్రభువును తొందరి వాడు, కఠినముగా శిక్షించువాడని నిరూపించుటకు ప్రయత్నించెను. ఆమెకు అక్కడి సంస్థ వారు సమాధానము ఇచ్చుచున్నారు. నేను తెలిపిన పలు వచనములు విశ్వాసులకు ఆశ చూపడంతో పాటు ఇటువంటి వ్యాసకర్తలకు, ఇస్లాంనకు అసత్యమును అంటగట్టుచున్న శత్రువులకు, ఇస్లాం, పవిత్ర ఖురాన్ పట్ల ప్రకోపము గల వారికి సమాధానమిచ్చు చున్నాయి. యజమాని అయిన అల్లాహ్ క్షమించును. అన్ని లక్షణములకు తలమాణికముగా ఈ లక్షణము గలదు. మానవులు అంతులేని అవిధేయత, హింసలకు పాల్పడినను అల్లాహ్ శిక్షించుటలో తొందర పడడు. ఈ హింసలలో హద్దులు దాటి వాటిపైనే మొండితనము ప్రదర్శించినప్పుడు మిమ్ములను శిక్షింతునని అల్లాహ్ అనెను. వరుసగా పాపములు, హింసలకు పాల్పడినప్పుడు శిక్ష పడును. ఇది ప్రకృతి చట్టమే కాక ప్రపంచ చట్టము కూడ ఇదే. అయినను అల్లాహ్ అపార దయామయుడు ఎందుకనగా ఒకప్పుడు నరకము ఖాళీ అయిపోవును. అల్లాహ్ కరుణ విశాల, అనంతమైనది. తన కరుణ, క్షమాపణను ప్రస్తావించిన తర్వాత ఈ సూక్తులలో అల్లాహ్ ఇట్లు నుడివెను. మీరు నా కరుణతో లబ్ది పొందనిచో మీ పాపములు, హింసలకు శిక్ష కూడ గలదు. పాపముల నుండి దూరముండుము, శిక్ష పడకముందే తమను తాము రక్షించుకొనుమని పదే పదే హెచ్చరించుట నా కరుణయే. హద్దులు మీరిన హింసల వలన నా శిక్షకు గురికాకుము. రక్షించుకొనుటకు ప్రయత్నించుము. ఇక దీనిని కూడ విమర్శించు వాని వివేకము అంధకారములో గలదు, అసూయ, కపటము నిండి వున్నదని అనక మరేమి అనగలము. తమ దేశ చట్టములలో హింసలకు శిక్ష విధించదలతురు. కాని అల్లాహ్ చట్టములను దాటిన, హింసలు, దుష్టములలో రెచ్చిపోయిన వారిని నేను శిక్షింతును, నరకములో వేయుదునని అల్లాహ్ ఎందుకన్నాడని అందురు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అల్లాహ్ తాలా గురించి ఇట్లనినట్లు హజ్రత్ అబూజర్ రజియల్లాహు అన్హు తెలిపిరి. అల్లాహ్ ఇట్లనెను. ఓ మానవుడా! నాతో యాచించవుకాని నాతో ఆశ కూడ పడుదువు. నీవు నాతో ఎవరిని సమానముగా చేయనిచో పృథ్వికి సమానముగా నీ తప్పులున్నను

నేను నీ తప్పులను క్షమింతును. నా పృథ్వికి సమానమైన క్షమాపణతో నేను నిన్ను కలిసెదను. ఆకాశమంత ఎత్తు వరకు నీవు తప్పులు చేసిన తర్వాత నాతో క్షమాపణ కోరినచో కొంచమైన నేను ఆలోచించకుండా వాటిని కూడ నేను క్షమింతును.

హుజూర్ ఇట్లనిరి. ఇస్లాం చూపిన క్షమించు అల్లాహ్ ఇట్లు గలదు. విశ్వాసులైన మనపై అల్లాహ్ ఎన్నో ఉపకారములు గలవు. ప్రతి సంవత్సరము రమజాన్‌లో అతని క్షమాపణ ద్వారములు తెరుచుకొనుట కూడ వాటిలో ఒకటి. రమజాన్‌లో అల్లాహ్ క్షమాపణ, కరుణ గురించి మరో హదీసు ఇట్లు గలదు. అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్‌తో నేనిట్లంటినని నజర్ బిన్ షాబాన్ తెలిపిరి. మీరు మీ తండ్రితో వినిన ఏదేని ఒక విషయము అనగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో రమజాన్ గురించి స్వయముగా వినినది నాకు తెలుపుము. అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. అవును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనినట్లు నా తండ్రి నాతో చెప్పిరి. రమజాన్ ఉపవాసములను అల్లాహ్ మీ పై విధించెను. నేను దానిలో ప్రార్థించుటను జారీ చేసితిని. విశ్వాస స్థితిలో పుణ్యము కొరకు ఇందులో ఉపవాసమున్న వాడు తల్లి అతనికి జన్మనిచ్చిన తర్వాత పసిపాప అయినట్లు అతడు పాపముల నుండి బయట పడును.

కావున ఇస్లామీయ అల్లాహ్ మూర్ఖులకు ఎట్లు కనిపించునో మనకు సంబంధము లేదు. మన తల్లిదండ్రుల కంటే ఎక్కువ ప్రేమించు, క్షమించు, తన దాసుల పాపములను క్షమించుటకు మన వైపు పరుగెత్తు కంటు వచ్చు వాడని మనకు తెలుసు.

రమజాన్ శుభములు తెలుపబడిన మరో హదీసు ఇట్లు గలదు. సల్మాన్ రజియల్లాహు అన్‌హు కథనము ప్రకారము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం షాబాన్ చివరి రోజు మమ్ములనుద్దేశించి ఇట్లనిరి. ఓ ప్రజలారా! మీరు ఒక గొప్ప శుభకర మాసములో అడుగు పెట్టబోవుచున్నారు. వేల నెలల కంటే గొప్పదైన ఒక రాత్రి ఇందులో గలదు. దీని ఉపవాసములను అల్లాహ్ విధించెను. దాని రాత్రులలో ప్రార్థన చేయుటను అదనముగా చేర్చెను. هو شهر اوله رحمة واوسطه مغفرته وآخره عتق من النار ۔ అనగా ఆ నెల ఎటువంటిదనగా దాని మొదటి పది రోజులలో కరుణ గలదు. మధ్య పది రోజులు క్షమాపణకు కారణమగును. తుది పది రోజులు నరకము నుండి మోక్షము కలిగించును. ఇందులో ఒక ఉపవాస వ్రతమున్నవాని దాహము తీర్చిన అల్లాహ్ నా గోళము నుండి ఎటువంటి పానీయము త్రాగించుననగా స్వర్గములో ప్రవేశించు వరకు ఎప్పుడు దాహము కలుగదు. అనగా ఈ క్షమాపణ ఎటువంటిదనగా గత పాపములు క్షమించబడును. ముమ్ముందు పాపము చేయుటకు శక్తి కలుగదు. కాని ఇందుకు రమజాన్ హక్కును చెల్లించుచు ఉపవాసములు వుండవలెను, నవాఫిల్ చదువవలెను, అల్లాహ్‌ను ఆరాధించవలెను.

స్వర్గమునకు తీసుకొని వెళ్ళే సామాగ్రి అడుగడుగున అల్లాహ్ కల్గించుగాక! ఇప్పుడు మనము రమజాన్‌లో వున్నాము. రెండవ దశకము కూడ ముగియబోవుచున్నది. మూడవ దశకము ప్రారంభము కాబోవుచున్నది. ఇందులో లైలతుల్ ఖదర్ వున్నందున ఈ దశకము శుభములు గలది. దుఆల ఆమోదము, దాసున్ని అల్లాహ్‌కు దగ్గరగా చేయుటకు ఒక గొప్ప కారణమగును. కనుక ఈ దశకములో మన ప్రార్థనలు, దుఆల కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయవలెను. ఇందులో పొందిన దానిని జీవిత భాగముగా చేసుకోవలసిన అవసరము గలదు.

నిస్సందేహముగా అల్లాహ్ కరుణ అంతులేనిది. నిస్సందేహముగా రమజాన్‌లో సత్కర్మలకు ఎన్నో

రెట్లు ఎక్కువ పుణ్యము గలదు. నిస్సందేహముగా రమజాన్ కరుణ, క్షమాపణ, నరకము నుండి మోక్షమునకు కారణమగును. కాని దీనిని పొందుటకు ప్రత్యేక శ్రద్ధతో ప్రయత్నించిన వారికే శాశ్వత ప్రయోజనము కలుగును. ఈ రమజాన్‌ను కరుణ, క్షమాపణ, నరకము నుండి మోక్షము పొందుటకు ఉపయోగించినచో మనము అదృష్టవంతులము. ఆ బలహీనతలను అంతము చేయువారమగుగాక! తమ పాపముల నుండి సదా దూరముండు వారమగుగాక! శాశ్వతముగా పాపముల నుండి దూరముంచు, శాశ్వతముగా సత్కర్మలపై నిలుపుటకు గీటురాయి అగు గాక! ఎన్నడు పాపముల పట్ల ఆకర్షితులము కానట్లు పాపముల పట్ల అంత ద్వేషము పుట్టుగాక! నిజమైన పశ్చత్తాపము వైపు మన దృష్టి వుండవలెను. ఆ పశ్చత్తాపము సదా అల్లాహ్ సామీప్యమునకు కారణమగుగాక! ఈ విషయములను ఎట్లు పొందగలము, సదా పాపములనుండి దూరముంచు గల నిజమైన పశ్చత్తాపము ఎట్లు కలుగును అను విషయములను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

సద్గుణములను పొందుటకు పశ్చత్తాపము గొప్ప కారణము, సహాయముగా నుండును. (ఉత్తమ గుణములను సొంతము చేసుకొనుటకు, అల్లాహ్ సామీప్యము పొందుటకు పశ్చత్తాపమే పనికి వచ్చును. దీని వల్లనే మానవుడు ప్రగతి చెందును. ఇదే సహాయముగా నుండును.) మానవున్ని సంపూర్ణము చేయును. పశ్చత్తాపమునకు మూడు నిబంధనలు గలవు. కేవలము పశ్చత్తాపము చేయగానే పశ్చత్తాపము కాదు. నిజమైన పశ్చత్తాపము అనగా తౌబతున్నసూహ్ వీటిని పూర్తి చేయనిదే లభించదు. ఆ నిబంధనలిట్లు గలవు.

ఈ మూడు నిబంధనలలో మొదటి నిబంధనను “ఇఖ్లా” అందురు. అనగా మలిన అలవాట్లను ప్రేరేపించు ఆలోచనలను రద్దు చేయవలెను. చెడు పనులను ప్రోత్సహించు ఆలోచనలను అంతము చేయవలెను. ఇది మొదటి నిబంధన.

రెండవ నిబంధన “నదమ్” అనగా పశ్చత్తాపమును వ్యక్తపరచుట. ప్రతి మానవుని ఆంతరాత్మ ప్రతి చెడు విషయము పట్ల హెచ్చరించును. కాని దుష్టుడు దానిని పట్టించుకోడు. పాపము, చెడును చేయగా పశ్చత్తాపము వ్యక్తపరచి, ఈ అనుభూతులు తాత్కాలికమైనవి, కొన్ని రోజులకే పరిమితమని బహిర్గతము చేయవలెను. ప్రతి సారి ఈ అనుభూతి, రుచిలో తగ్గుదల వచ్చుచున్నదని కూడ గమనించవలెను. వృద్ధాప్యములో శక్తులు వృధా అయి, బలహీనమైనప్పుడు తుదకు ఈ ప్రాపంచిక రుచులన్నిటిని వీడవలసి యుండును. జీవితములోనే వీటిని వీడవలసి వచ్చినప్పుడు వాటిని చేసి ఏమి పొందవచ్చును ? కావున పశ్చత్తాపము వైపు దృష్టి సారించి, మొదటగా ఇఖ్లా వైపు ఆలోచని వచ్చినప్పుడు అనగా చెడు,  అవివేక ఆలోచనలను అంతము చేయవలెను. ఈ మలినము, అపవిత్రము అంతమైన అనంతరము పశ్చత్తాప పడి తన కర్మలపై సిగ్గుపడవలెను.

మూడవ నిబంధన సంకల్పము. ఆ పాపములను మరల చేయనని గట్టిగా సంకల్పించవలెను. పశ్చత్తాపపడినప్పుడు అల్లాహ్ అతనికి నిజమైన పశ్చత్తాపమును అనుగ్రహించును. తుదకు పాపములు పూర్తిగా అంతమై సద్గుణములు, ప్రశంసనీయ కర్మలు ఆక్రమించును. సద్గుణములపై ఇది విజయము. దానిపై శక్తి, బలము ప్రసాదించుట శక్తులు, బలములకు యజమాని అయిన అల్లాహ్ విధి. అతడిట్లనెను. ان القوۃ للہ جمیعاً ۔ అనగా సర్వ శక్తులు అల్లాహ్‌కే స్వంతము. మానవుడు అతి బలహీనుడు. خلق الانسان ضعیفاً ۔ అతని వాస్తవికత. కావున అల్లాహ్‌తో శక్తి పొందుటకు మానవుడు పై మూడు

నిబంధనలను పూర్తి చేసి అలసత్వము, అశ్రద్ధను వీడ వలెను. పూర్తిగా సిద్ధమై అల్లాహ్‌తో దుఆ చేయవలెను. అల్లాహ్ ప్రవర్తనలను మార్చును. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

తమ కర్మలను శుభ్రము చేసుకొనుము. సదా అల్లాహ్‌ను స్తుతించుము. నిర్లక్ష్యము చేయకుము. పరుగెత్తుచున్న (జంతువు) కొంచమైనా అలసత్వము వహించినప్పుడు అది వేటగానికి చిక్కును. ఇటులనే అల్లాహ్ స్మరణ నుండి నిర్లక్ష్యము వహించువాడు షైతాన్‌కు చిక్కును. పశ్చత్తాపమును సదా జీవించి వుంచుము. మృత్యువుగా చేయకుము. ఏ అవయవముతో పని తీసుకోబడునో అదే పని చేయును. నిరుపయోగముగా వీడినది శాశ్వతముగా వృధా అయిపోవును. ఇటులనే వృధా కాకూడదని పశ్చత్తాపమును కూడ సజీవముగా వుంచుము. మీరు నిజమైన పశ్చత్తాపము చేయనిచో రాయిపై నాటబడిన విత్తనము లాంటిది అది. నిజమైన పశ్చత్తాపమైనచో ఉత్తమ భూమిలో నాటబడి, నిర్ణీత సమయములో ఫలము అందించిన విత్తనము లాంటిది అది. ఈ రోజులలో ఈ పశ్చత్తాపమునకు పెద్ద పెద్ద కష్టములు గలవు. ఎందుకనగా ప్రాపంచిక దురాశలు, రుచులు కనిపించుచున్నవి. మరల ఇట్లనిరి.

క్షమాపణ, పశ్చత్తాపము, ధార్మిక బోధనల విద్యలు తెలియుట, అల్లాహ్ వైభవమును దృష్టియందుంచుకొనుట ఐదు పూటల నమాజ్ సలుపుట మన విజయమునకు ఆయుధములు. దుఆ ఆమోదమునకు నమాజ్ తాళం చెవి. నమాజ్ చదివినప్పుడు అందులో దుఆ చేయుము. నిర్లక్ష్యము చేయకుము. అల్లాహ్ హక్కులకు సంబంధించినను, మానవ హక్కులకు సబంధంచినను ప్రతి పాపము నుండి దూరముండును.

నిజమైన పశ్చత్తాపము చేయువారిలో అల్లాహ్ మనల్ని చేర్చుగాక! సదా అల్లాహ్ శుభములకు వారసులగుదుము గాక! రమజాన్‌తో ముడిపడి వున్న సర్వ శుభములను పొందువారిమిగా అల్లాహ్ చేయుగాక!

హుజూర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను జుమా నమాజ్ తర్వాత మూడు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చేయింతును. గౌ॥ ఇమ్తియాజ్ అహ్మద్ తండ్రి ముష్తాఖ్ అహ్మద్ తాహిర్ గారిది మొదటి జనాజ. నవాబ్‌షాహ్ నివాసులు. 14 జూలైన వీరిని హతమార్చిరి. انا للہ وانا الیہ راجعون సాయంత్రం 4.30 గం॥లకు ఇద్దరు వ్యక్తులు మోటర్ సైకిల్ మీద వచ్చి వారి దుకాణము వద్ద వారిని కాల్చి చంపిరి. వివరాలిట్లు గలవు. నవాబ్‌షాహ్ నగరములోని ట్రంక్ బాజార్‌లో తన దుకాణము బయట నిలిచి యుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ సైకిల్ మీద వచ్చి కాల్చి పారి పోయిరి. కాల్చడంతో వారికి మూడుతూటాలు తగిలినవి. రెండు తూటాలు వారి తల ఎడమ వైపు తగిలి చెవి క్రింది నుండి బయటి వెళ్ళిపోయినవి. మూడవ తూటా వారి చేతికి తగిలినది. సంఘటన స్థలంలోనే అమరులైరి. انا للہ وانا الیہ راجعون

రెండవ జనాజ జీవిత సమర్పి గౌ॥ నసీర్ అహ్మద్ అంజుమ్ గారిది. వీరు జామిఅ అహ్మదియ్యాలో ఉపాధ్యాయులు. 1988లో షాహిద్ డిగ్రి పొందిన తర్వాత మైదానములో వివిధ జమాఅతులలో యుండిరి. 1990లో "మతముల మధ్య పోలికలు" లో నైపుణ్యము కొరకు రబ్వా పిలిపించబడిరి. ఈ కోర్సు చేయుచుండగానే జామిఅ అహ్మదియ్య రబ్వాలో చదివించడం మొదలు పెట్టిరి. 18 జూలై 1999లో అధికారికంగా "మతముల మధ్య పోలికలు" నకు ఉపాధ్యాయులుగా నియమితులైరి. అంతమ శ్వాస వరకు ఈ బాధ్యతనే నిర్వర్తించిరి. జామిఅ విద్యాభ్యాసం తర్వాత 26 సం॥లు సేవ చేసిరి. యువ విద్యావంతులు, శిక్షకులైనను "మతముల మధ్య పోలికలు" విషయములో అల్లాహ్ కృపానుసారము నమ్మకమైన వారిగా యుండిరి. గొప్ప, లోతైన

విద్య కలిగి యుండిరి. జామిఅలో బోధించడముతో పాటు వివిధ శాఖలలో సేవ చేయు అనుగ్రహము పొందిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె నియమించిన ఆరంభ న్యాయ వ్యవస్థ (ఖజా) ప్రతినిధులలో వారుండిరి. అంతము వరకుండిరి. తీర్పు (ఇఫ్తా), పరిశోధన సమితిలో సభ్యులుగా యుండిరి. వారి కుటుంబీకులు చెప్పిన ప్రకారము వారి ప్రతేకత ఏమనగా జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకముగా ఏ విషయము సహించేవారు కాదు. తమ పిల్లలలో కూడ ఎవరైనా ఏ పదవిదారునికి వ్యతిరేకముగా మాట్లాడినను అతనికి హితబోధ చేసేవారు. జమాఅత్ నిర్ణయము, లేదా వ్యక్తికి విరుద్ధముగా ఎవరైనా మాట్లాడుటకు ప్రయత్నించినచో చాలా వివేకముతో ఉపదేశించేవారు. వారికి ఖిలాఫత్‌తో అసాధారణ సంబంధము, ప్రేమ యుండెను. నిజమైన గట్టి సహాయకులలో యుండిరి. వారి కూతురు ఖదీజ మాహిమ్ ఇట్లు వ్రాసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అంతులేని ప్రేమ యుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదువుటకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల నిఘంటువు వ్రాయుచుండిరి. ఈ విలువైన నిధి ప్రజలకు చేరాలని చింతించేవారు. "రాహెహుదా" ఇంకా ఎమ్.టి.ఏ వివిధ ప్రసారలలో వారు పాల్గొనిరి. నిదర్శనములతో కూడిన సమాధానములు చెప్పేవారు. అల్లాహ్ వారిని క్షమించి, వారి స్థాయిని మరింత పెంచుగాక! ఇటువంటి ఆచరణీయ విద్యావంతులను అల్లాహ్ జమాఅత్‌కు అందించుగాక!

మూడవ జనాజ గౌ॥ సాహిబ్జాద మిర్జా అన్వర్ అహ్మద్ గారిది. వీరు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు – హజ్రత్ ఉమ్మె నాసిర్ కుమారులు. వారు గత సోమవారము మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون 1944లో మెట్రిక్‌లో ఉత్తీర్ణులైరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ కోరిక మేరకు వ్యవసాయ కళాశాలలో ప్రవేశము పొందిరి. మస్జిద్ మబారక్ ముందు గల మట్టితో నిర్మిత అతిథి గృహ ఏర్పాట్లు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ వారికి అప్పగించిరి. ప్రస్తుత అతిథి గృహపు ఆరంభ నిర్మాణము కూడ వారి హయాంలోనే అయినది. 82,83 వరకు అఫ్సర్ లంగర్ ఖానాగా సేవలందించిరి. అనంతరం నాయిబ్ నాజిర్ ఉమూరె ఆమ్మగా సేవ చేయు అనుగ్రహము పొందిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని తమ భూముల పర్యవేక్షణ కూడ వారికి అప్పగించిరి. మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి కుమారుడైన మిర్జా రషీద్ అహ్మద్ గారి కూతురు సాహిబ్జాది సబీహ బేగంతో వారి వివాహమైనది. వారికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు గలరు. తమ మనుమల వివాహములలో హజ్రత్ అమ్మాజాన్ పాల్గొనిన చివరి వివాహము వీరిదే.

ఖిలాఫత్‌తో లోతైన సంబంధముండెను. తరచు ఇక్కడికి ఫోన్ చేసి ఈ విషయమును వ్యక్తపరచేవారు. అల్లాహ్ వారిని కూడ క్షమించి, కరుణించి, వారి స్థాయిని పెంచుగాక! వారి సంతానముకు కూడ ఖిలాఫత్‌తో విశ్వసనీయ సంబంధము కలిగి వుండే భాగ్యము కల్గించుగాక! వారి సతీమణి కూడ చాలా అనారోగ్యముగా నున్నారు. అల్లాహ్ వారిని కూడ కరుణించుగాక! (ఆమీన్)

☼☼☼☼☼

*Summary by : Nazarat Nashr-o-Ishat Qadian,*
*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*